పుట్టు అంధులకూ చూపునిచ్చే 'బ్లైండ్‌సైట్'

అంతర్జాతీయ సంజ్ఞా భాష దినోత్సవం

- అంతర్జాతీయ సంజ్ఞా భాష (సైన్ లాంగ్వేజ్) దినోత్సవాన్ని వినికిడి లోపం కలిగినవారికి సంజ్ఞా భాష అవగాహన పెంచేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23న ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.
- 2024 థీమ్: Sign up for Sign Language Rights (సంజ్ఞా భాషా హక్కుల కోసం ఎలుగెత్తడం)
- ప్రపంచవ్యాప్త బధిరులకు ప్రాతినిధ్యం వహిస్తున్న వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ది డెఫ్ (WFD) అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రతిపాదన చేసింది.
- ఐక్యరాజ్యసమితిలో ఆంటిగ్వా, బార్బుడా శాశ్వత మిషన్, 97 ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు సెప్టెంబర్ 23ని అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవంగా నిర్వహించాలని 2017లో A/RES/72/161 తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఐక్యరాజ్యసమితి ఆమోదించింది.
- WFD సంస్థ ఏర్పాటైన రోజునే (1951, సెప్టెంబర్ 23) ఈ దినోత్సవాన్ని నిర్వహించబడుతుంది.
ఈ దినోత్సవం 2018లో మొదటిసారి నిర్వహించబడింది. ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ ది డెఫ్ సెప్టెంబర్ 1958లో జరిగిన మొదటి వేడుక నుంmr బధిరుల హక్కుల కోసం పోరాడే ప్రపంచ ఉద్యమంగా మారింది.
- సంజ్ఞా భాష అనేది వినికిడి లోపం కలిగిన వారు ఒకరితో ఒకరు సంభాషించడానికి ఉపయోగించే దృశ్య భాష. ఇది ఒక సహజ భాష అని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.
- సంజ్ఞా భాషలు ప్రపంచవ్యాప్తంగా విభిన్నంగా ఉంటాయి. బధిరులకు విద్య, వైద్యం, ఇతర సేవలను ఇతరులతో సమానంగా అందించేందుకు ఈ సైన్ లాంగ్వేజ్ ఉపయోగపడుతుంది.
- ఇతర భాషల మాదిరిగానే సంకేత భాషలు కూడా నిరంతరం అభివృద్ధి చెందుతున్నాయి. కొత్త పదాలు, చిహ్నాలు, కొత్త ఆలోచనలు, సాంకేతికతలకు అనుగుణంగా అవి కొత్త రూపం తీసుకుంటున్నాయి. సంజ్ఞా భాష అనేది ఆలోచనలను వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా భావోద్వేగాలను వ్యక్తీకరించడానికి కూడా ఉపయోగపడుతుంది.

అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

- వాతావరణాన్ని పరిరక్షించడంలో కీలక పాత్రను పోషించే ఓజోన్ పొరను పరిరక్షించేందుకు ఏటా సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకొంటారు.
- 2024 థీమ్ : అభివృద్ధి చెందుతున్న వాతావరణ చర్య (Advancing Climate Action)
- మోటారు వాహనాలు పెరగడంతో, పరిశ్రమల వల్ల వాయుకాలుష్యం, అధికంగా ఏసీలను వినియోగించడం వలన విడుదలయ్యే గ్రీన్ హౌస్ వాయువుల కారణంగా ఓజోన్ పొర క్షీణించిపోతుందని 1987లో కెనడాలోని మాంట్రియల్‌లో మాంట్రియల్ ప్రొటోకాల్ (ఓజోన్ పొర క్షీణతపై జరిపిన పరిశోధన) సంస్థ తెలిపింది. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాల నియంత్రణకు గాను రూపొందించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌పై ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 1987, సెప్టెంబర్ 16న సంతకాలు చేశాయి .

- దీంతో 1994, సెప్టెంబర్ 16న మరో సమావేశం జరిపి, ఓజోన్ క్షీణత అరికట్టాలని నిర్ణయించడంతో ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరపాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది.
- 1995, సెప్టెంబర్ 16న ఓజోన్ పొర పరిరక్షణ కోసం ప్రపంచ మొదటి అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు.
- సూర్యుడి నుంచి వచ్చే UV కిరణాల నుంచి భూమికి రక్షణగా ఉండే ఓజోన్ పొర ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడమే ఈ తేదీ లక్ష్యం. పంచభూతాలను పరిరక్షించడం అవసరమనే దిశగా ఈ తేదీన జరుపుకొంటారు.
- పర్యావరణ మార్పులపై, ఓజోన్ పొర క్షీణతపై ప్రజలకు అవగాహన కల్పించడం. అన్ని దేశాల ప్రభుత్వాలు మాంట్రియల్ ప్రొటోకాల్‌ను మరింత సమర్థంగా అమలు చేసి 2050 సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కు ముందున్నస్థాయికి రావడం కోసం ప్రపంచ దేశాలు తమ వంతు కృషి చేయాలి.
- అడవుల నరికివేతను పూర్తిగా అరికట్టాలి. మొక్కలు విరివిగా పెంచాలి. యంత్రాల నుంచి వినాశకర వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణ చర్యలు చేపట్టాలి.

వాతావరణాన్ని కాపాడటంలో ఓజోన్ పొర పాత్ర

- సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత కిరణాలను ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణికోటికి వీటి వల్ల వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది.
- స్ట్రాటో ఆవరణంలోని ఇతర వాయువులకు సంబంధించి ఇది ఇప్పటికీ చిన్నది అయినప్పటికీ, వాతావరణంలోని ఇతర భాగాలకు సంబంధించి ఓజోన్ (O3) అధిక సాంద్రతను కలిగి ఉంటుంది.
- ఓజోన్ పొరలో ఓజోన్ మిలియన్‌కు 10 భాగాల కంటే తక్కువ ఉంటుంది. మొత్తం భూ వాతావరణంలో ఓజోన్‌గా సాంద్రత సగటున మిలియన్‌కు 0.3 భాగాలు.
- ఓజోన్ పొర ప్రధానంగా స్ట్రాటో ఆవరణం దిగువ భాగంలో, భూమికి సుమారు 15 నుంచి 35 కిలోమీటర్ల (9.3 నుంచి 21.7 మైళ్ళు) వరకు కనిపిస్తుంది, అయినప్పటికీ దాని మందం కాలానుగుణంగా భౌగోళికంగా మారుతుంది.

అంధులకు వరంగా న్యూరాలింక్

ఎలన్ మస్క్‌కు చెందిన బ్రెయిన్-చిప్ స్టార్టప్ కంపెనీ అయిన న్యూరాలింక్ మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది . పుట్టుకతో చూడలేనివారికి సైతం చూపును అందించే లక్ష్యంతో న్యూరాలింక్ సంస్థ రూపొందించిన బ్లైండ్‌సైట్ చిప్ డివైస్ అని పిలువబడే ప్రయోగాత్మక ఇంప్లాంట్ పరికరానికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (FDA) ఆమోదం లభించింది . రెండు కళ్లు కోల్పోయినా, కంటి నాడి (ఆప్టిక్ నరాలు) దెబ్బతిన్నా, పుట్టుకతో దృష్టి లోపాలున్నా కూడా చూపు రావడానికి వీలు కల్పిస్తుంది ఈ బ్లైండ్‌సైట్ పరికరం. విజువల్ కార్టెక్స్ చెక్కుచెదరకుండా ఉంటే, ఇది పుట్టుకతో అంధులుగా ఉన్న వారికి మొదటిసారి చూడగలిగేలా చేస్తుంది.



కరెంట్ అఫైర్స్

నూతన వైమానిక దళాధిపతిగా అమర్ ప్రీత్ సింగ్

- ప్రస్తుత భారత వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చతుర్వేది సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వైస్ చీఫ్‌గా సేవలందిస్తున్న ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్‌ను నూతన వైమానిక దళాధిపతి(ఎయిర్ చీఫ్ మార్షల్)గా నియమితులయ్యారు.

నమో భారత్ ర్యాపిడ్ రైల్

- మెట్రో నగరాల మధ్య రైలు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ఉద్దేశించిన వందే భారత్ మెట్రో రైలు పేరును కేంద్రప్రభుత్వం నమో భారత్ ర్యాపిడ్ రైల్‌గా మార్చింది.
- దేశంలోనే తొలి వందే మెట్రో సర్వీసును సెప్టెంబర్ 16న ప్రధాని మోదీ గుజరాత్‌లో ప్రారంభించారు.
- అహ్మదాబాద్-భుజ్‌ల మధ్య 9 స్టాపుల్లో ఈ రైలు ఆగుతుంది.
- దేశంలోనే తొలిసారి గుజరాత్‌లోని అహ్మదాబాద్-భుజ్‌ల మధ్య గరిష్ఠంగా 110 కిలోమీటర్ల వేగంతో 334 కిలో మీటర్ల మేర ఈ రైలు ప్రయాణించనుంది.
- ఈ వందే భారత్ మెట్రో రైలు గంటకు 110 కిలోమీటర్ల వేగంతో అహ్మదాబాద్, భుజ్ మధ్య 360 కిలోమీటర్ల దూరాన్ని 5 గంటల 45 నిమిషాల్లోనే చేరుకోనుంది.
- వందే భారత్ తరహాలోనే పూర్తి ఏసీ కోచ్‌లు, కవచ్ వంటి భద్రతా సౌకర్యాలతో పాటు సెమీ హై-స్పీడ్ రైలుగా దీన్ని రూపొందించడం జరిగింది. మెట్రో రైల్ లా ఆటోమేటిక్ డోర్లు దీనిలో ఉంటాయి.

బెబింకా తుఫాను

- బెబింకా తుఫాను చైనా ఆర్థిక రాజధాని షాంఘైను అల్లకల్లోలం చేసింది. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా చైనాను బెబింకా వణికిస్తోంది. గంటకు 151 కిలోమీటర్ల వేగంతో తుఫాను విజృంభించింది.
- 1949లో టైఫూన్ గ్లోరియా తర్వాత షాంఘైను తాకిన అత్యంత బలమైన తుఫాను ఇదేనని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఇక్కడ రెడ్ అలర్ట్ ప్రకటించారు.



చైల్డ్ పోర్న్ వీక్షించడం, డౌన్‌లోడ్ నేరమే

- పోక్సో చట్టం సెక్షన్ 15 ప్రకారం చైల్ పోర్నోగ్రఫీ మెటీరియల్‌ను (ఫొటోలు, వీడియోలు) వీక్షించడం మాత్రమే కాదు నిల్వ చేసుకోవడం కూడా నేరమే అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది.
- చైల్డ్ పోర్న్ వీడియోలను డౌన్‌లోడ్ చేయడం కానీ, వీక్షించడం కానీ పోక్సో నేరం కాదు అని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆ తీర్పును ఇవ్వడంలో మద్రాసు కోర్టు తీవ్రమైన తప్పు చేసినట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది.
- అలాగే ఈ కేసులో నిందితుడికి ఇచ్చిన ఊరటను ఎత్తేస్తూ.. క్రిమినల్ ప్రాసిక్యూషన్ కొనసాగించాలని స్పష్టం చేసింది.
- అదేవిధంగా, కోర్టులు కూడా చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని ఉపయోగించొద్దు అని సుప్రీంకోర్టు సూచించింది.

కేసు నేపథ్యం

- తమిళనాడుకు చెందిన 28ఏళ్ల యువకుడు చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకుని వీక్షించాడన్న అభియోగాలపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ మద్రాస్ హైకోర్టు అతను కేవలం వీడియోలు కేవలం చూశాడని, ఇతరులకు పంపలేదని పేర్కొంది. ఐటీ యాక్ట్ సెక్షన్ 67బీ కింద అతని చర్య నేరం కాదని ఈ ఏడాది జనవరి 11వ తేదీన స్పష్టం చేసింది.
- ఫరీబాద్‌కు చెందిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయెన్, ఢిల్లీకి చెందిన బచ్‌పన్ బచావో ఆందోళన్ అనే ఎన్‌జీవోలు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం చైల్డ్ పోర్నోగ్రఫీ నేరమని గతంలో పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

పోక్సో చట్టం గురించి : చిన్న పిల్లలపై జరిగే లైంగిక దాడులను అడ్డుకోవడానికి, పిల్లలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం POCSO (ప్రొటక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్స్) చట్టాన్ని 2021, నవంబర్ 14న తీసుకువచ్చింది.

- 18 ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్ష విధించబడుతుంది. వారిపై అత్యాచారం పాల్పడ్డ దోషులకు మరణశిక్ష విధిస్తారు.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐపీఎస్ అకాడమీ, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

మెకాన్ లిమిటెడ్‌లో...

భారత ప్రభుత్వ సంస్థ మెకాన్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, మేనేజర్, సీనియర్ మేనేజర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.meconlimited.co.in

సీఎస్ఐఆర్-ఎన్‌బీఆర్ఐలో...

సీఎస్ఐఆర్-నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌బీఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ స్టెనోగ్రాఫర్, సెక్యూరిటీ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 21
- **వెబ్‌సైట్:** https://www.nbri.res.in

నిట్‌లో...

మేఘాలయలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** గ్రేడ్-1, 2 అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** సివిల్ ఇంజినీరింగ్, ఈసీఈ, ఈఈ, మెకానికల్, మ్యాథమెటిక్స్, కెమికల్ అండ్ బయలాజికల్ సైన్సెస్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 19
- **వెబ్‌సైట్:** www.nitm.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : ఎకానమీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

సెప్టెంబర్ 28వ తేదీ తరువాయి

పూర్తిగా నామినేటెడ్ సభ్యులుండే స్థానిక ప్రభుత్వ సంస్థ?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

701. 73వ సవరణను అమలు చేసిన తొలి రాష్ట్రం?
1. రాజస్థాన్ 2. ఆంధ్రప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. గోవా

702. పంచాయతీల నిబంధనల సమూహం?
1. 243(ఎ)-243(0)
2. 243(పి)-243(జెడ్‌జి)
3. 243(ఎ)-243(జెడ్‌జి)
4. ఏదీకాదు

703. కింది వాటిలో 79వ సవరణకు మాత్రమే సంబంధించిన అంశం?
1. మున్సిపల్ కౌన్సిల్
2. మున్సిపల్ కార్పొరేషన్
3. జిల్లా ప్రణాళికా కార్పొరేషన్
4. నగర పంచాయతీ
1. 1 2. 1, 2
3. 1, 2, 4 4. 1, 2, 3, 4

704. ఒక ప్రాంతాన్ని చిన్న/ పెద్ద / పరివర్తిత పట్టణ ప్రాంతంగా ప్రకటించే అధికారం ఎవరిది?
1. గవర్నర్ 2. రాష్ట్ర శాసనసభ
3. రాష్ట్ర ప్రభుత్వం 4. ఏదీకాదు

705. స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానం?
1. ప్రత్యక్షం 2. పరోక్షం
3. రాష్ట్ర శాసనసభ నిర్ణయిస్తుంది
4. రాష్ట్ర గవర్నర్ నిర్ణయిస్తారు

706. కింది వాటిలో 73, 74 సవరణలు రెండింటిలో ఉన్న అంశాలేమిటి?
1. రిజర్వేషన్
2. 5 సంవత్సరాలు కాలపరిమితి
3. ఆర్థిక సంఘం
4. ఎన్నికల సంఘం
5. మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ
1. 1, 2, 3, 4 2. 1, 2, 3, 4, 5
3. పైవన్నీ 4. 1, 2, 3

707. కింది వాటిలో పంచాయతీలు, మున్సిపాలిటీలు రెండింటికి వర్తించే అంశాలు?
1. డి.పి.సి 2. ఎం.పి.సి
3. ఖాతాల వ్యవస్థ 4. అర్హతలు
1. 1, 2, 3, 4 2. 1, 2, 3
3. 1, 2 4. 3, 4

708. 73, 74 సవరణ అమలులోకి రానిది ఎక్కడ?
1. జమ్మూ కశ్మీర్ 2. నాగాలాండ్
3. మేఘాలయా 4. పైవన్నీ

709. దాద్రానగర్ హవేలి, లక్షద్వీప్, మణిపూర్, పాండిచ్చేరికి మధ్యగల పోలిక ఏమిటి?
1. ఇవన్నీ ఏక అంచె విధానం అనుసరిస్తున్నాయి
2. ఈ రాష్ట్రాల్లో గ్రామ కార్యదర్శి ఎన్నికవుతాడు
3. 50 శాతం మహిళా రిజర్వేషన్‌లే అమలు చేస్తున్నాయి
4. రెండంచెల విధానం అమలు చేస్తున్నాయి

710. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం చేసిన సంవత్సరం?
1. 1992 2. 1964
3. 1993 4. 1994

711. 1986లో ఎన్.టి.రామారావు ప్రభుత్వం ఏ కమిటీ సూచనల ఆధారంగా 'ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు జిల్లా ప్రజాపరిషత్‌లు జిల్లా ప్రణాళికా అభివృద్ధి, సమీక్షా మండలాల చట్టం రూపొందించారు?
1. వెంగళరావు కమిటీ
2. అశోక్ మెహతా కమిటీ
3. నరసింహం కమిటీ
4. హనుమంతయ్య కమిటీ

712. ఏపీలో 73వ సవరణ అమల్లోకి వచ్చాక తొలి పంచాయతీ ఎన్నికలు జరిగిన సంవత్సరం?
1. 1993 2. 1994
3. 1995 4. 1996

713. ఏపీకి సంబంధించి కింది వాటిలో తొలి సంఘటన ఏది?
1. పంచాయతీ సమితుల ఏర్పాటు
2. పురుషోత్తం కమిటీ సూచనలు
3. వెంగళరావు కమిటీ
4. గ్రామ పంచాయతీ చట్టం

714. ఏపీ పంచాయతీరాజ్ చట్టం చేసిన సంవత్సరం?
1. 1992 2. 1993
3. 1994 4. 1995

715. బ్లాక్ స్థాయి పంచాయతీలను తాలుకా పంచాయతీ అని ఏ రాష్ట్రంలో అంటారు?
1. ఆంధ్రప్రదేశ్ 2. గుజరాత్
3. కర్ణాటక 4. మధ్యప్రదేశ్

716. కింది వారిలో స్థానిక సంస్థలకు ప్రత్యేక మంత్రి ఉండాలని సూచించింది?
1. బల్వంతరాయ్ మెహతా
2. అశోక్ మెహతా
3. రామచంద్రన్
4. రామకృష్ణయ్య

717. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రారంభమైన తొలి గ్రామీణ వికాస కార్యక్రమం?
1. భారత్ నిర్మాణం 2. PURA
3. MGNREGA
4. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన

718. భారత్ నిర్మాణ్‌లో అంతర్భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో లేనిది?
1. నీటి సరఫరా, గృహ సదుపాయం
2. రోడ్లు ఇరిగేషన్
3. విద్యుదీకరణ, టెలీ కమ్యూనికేషన్ & ఐ.టి
1. 1, 2, 3 2. 1, 2
3. 2 4. ఏదీకాదు

719. స్థానిక సంస్థలకు ఎన్నికయ్యే ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటైన సంస్థ?
1. APARD 2. MCHRD
3. SVPNPA 4. 1&2

720. గ్రామ సభ నిధి కానిది?
1. NREGP పనులపై పర్యవేక్షణ, సామాజిక తనిఖీ
2. అటవీ హక్కుల చట్టం పర్యవేక్షణ
3. గ్రామ పంచాయతీ బడ్జెట్ రూపొందించడం
4. పథకాలకు లబ్ధిదారులకు ఎంపిక

721. గ్రామ పంచాయతీలో జనాభా సంఖ్య 600 ఉంటే, గ్రామ పంచాయతీ సభ్యులు ఎంత మంది ఉండాలి ?
1. 5 2. 7
3. 9 4. నిర్ధారించలేం

722. మండల పరిషత్‌లో సభ్యులుగా ఉండేది?
1. MPTC సభ్యులు
2. స్థానిక ఎమ్మెల్యే
3. స్థానిక లోక్‌సభ సభ్యుడు
4. స్థానిక ఎమ్మెల్సీ
5. స్థానిక రాజ్యసభ సభ్యుడు
1. 1, 2, 3, 4, 5 2. 1, 2, 3, 4
3. 1, 2, 3 4. 1, 2

723. జిల్లా పరిషత్‌లో అంతర్భాగం కానిది?
1. స్థానిక ఎంపీ
2. మైనారిటీలకు చెందిన ఒక కోఆప్టెడ్ మెంబర్
3. స్థానిక ఎమ్మెల్యేలు
4. పై అందరూ సభ్యులే

724. కింది వాటిలో ఏపీ పంచాయతీరాజ్ వ్యవస్థ సమాంతర సంస్థలుగా పరిగణించేవి?
1. వాటర్ యూజర్ కమిటీలు
2. వాటర్‌షెడ్ సంఘాలు
3. మాతృ కమిటీలు
4. పైవన్నీ

725. కింది సంస్థల స్వభావం ఏమిటి?
1. డి.ఆర్.డి.ఎ
2. హౌసింగ్ బోర్డు
3. డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్
4. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్
1. పైవన్నీ అభివృద్ధి సంస్థలు
2. పైవన్నీ గృహ నిర్మాణ సంస్థలు
3. జిల్లా పరిషత్‌కు సమాంతర సంస్థలు
4. పైవన్నీ

726. టౌన్ ఏరియా కమిటీలను గ్రామ పంచాయతీల్లో కలపాలని సూచించింది?
1. రూరల్-అర్బన్ రిలేషన్‌షిప్ కమిటీ
2. రామనాథన్ -కమిటీ
3. రామకృష్ణయ్య కమిటీ
4. పైవన్నీ

727. కంటోన్మెంట్ చట్టం రూపొందించిన సంవత్సరం?
1. 1924 2. 1929
3. 1939 4. 1949

728. కింది వాటిలో కేంద్ర నిర్వహణలో ఉండే స్థానిక సంస్థ?
1. పోర్ట్ ట్రస్ట్ 2. కంటోన్మెంట్ బోర్డు
3. పై రెండు 4. స్థానిక ప్రభుత్వాలు

729. నగర పంచాయతీలను ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు?
1. పట్టణాల్లో 2. గ్రామాల్లో
3. నగరాల్లో 4. ఏదీకాదు

730. పూర్తిగా నామినేటెడ్ సభ్యులుండే స్థానిక ప్రభుత్వ సంస్థ?
1. నోటిఫైడ్ ఏరియా కమిటీ
2. టౌన్ ఏరియా కమిటీ
3. పోర్ట్ ట్రస్ట్
4. అటువంటి స్థానిక సంస్థలుండవు

731. కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
1. మెట్రో పాలిటిన్ ప్లానింగ్ కమిటీలో 4/5 వంతు మంది ఎన్నుకోబడతారు
2. 50 లక్షల జనాభా కంటే నగరాల్లో ఇన్ని ఏర్పాటవుతాయి
1. 1, 2 2. 1
3. 2 4. ఏదీకాదు

732. జతపరచండి. (స్థానిక సంస్థల నిబంధనలు, అంశాలు)?

సెక్షన్-ఎ	సెక్షన్-బి
ఎ. నిబంధన 243(ఇ)	1. న్యాయస్థానాల అధికారులు
బి. నిబంధన 243(జె)	2. కొన్ని ప్రాంతాలు మినహాయింపు
సి. నిబంధన 423(ఎం)	3. ఖాతాలు
డి. నిబంధన 243(ఒ)	4. కాలపరిమితి

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-2, బి-3, సి-4, డి-1
4. ఎ-3, బి-4, సి-1, డి-2

733. విలేజ్ లెవల్ వర్కర్ అనే భావన కింది వాటిలో దేనికి సంబంధించింది?
1. గ్రామ పంచాయతీ
2. సి.డి.పి 3. గ్రామసభ
4. NREGP

734. కింది వాటిలో CDOకి సంబంధించి సరైన వ్యాఖ్య కానిది?
1. దీనిలో ఫోర్ట్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించలేదు అనడం సరికాదు
2. సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ల ఎస్.కె.డె నియమించలేదు అనలేం
3. దీని వైఫల్యానికి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాధ్యుడు కాదనలేం
4. 1952లో గ్రోమోర్ ఫుడ్ ఎంక్వయిరీ కమిటీ సూచనగా దీన్ని అమలు చేయలేదు అనలేం
1. 1, 2, 3, 4 2. 1, 2, 3
3. 1, 2 4. ఏదీకాదు

735. సమాజ వికాస కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభమైన NRLM ఏ కార్యక్రమాన్ని పునర్‌వ్యవస్థీకరించి అమలు చేస్తున్నారు?
1. SGSY 2. JRY
3. CDP 4. భారత్ నిర్మాణ్

736. రాధాక్రిష్ణన్ కమిటీ చేసిన సూచన?
1. గ్రామీణ ప్రాంతీయ బ్యాంకుల విస్తరణ
2. NRLM ప్రారంభించాలి
3. స్వయం సహాయక బృందాల క్రియాశీల పాత్ర
4. పైవన్నీ

737. కౌన్సిల్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ యాక్షన్ అండ్ రూరల్ టెక్నాలజీ (సీఏపీఏఆర్‌టీ) ఎప్పుడు ఏర్పాటైంది?
1. 1952 2. 1965
3. 1986 4. 1993

738. ఇందిరా ఆవాస్ యోజన ఎప్పటి నుంచి అమల్లో ఉంది?
1. 1985 2. 1986
3. 1990 4. 1994

739. PESA చట్టం రూపొందించిన సంవత్సరం?
1. 1993 2. 1994
3. 1995 4. 1996

740. కింది వాటిలో సరి కానిది?
1. 112వ రాజ్యాంగ సవరణ బిల్లు మున్సిపాలిటీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది
2. 110 రాజ్యాంగ సవరణ బిల్లు పంచాయతీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది
3. 110 సవరణ బిల్లు మున్సిపాలిటీలు, పంచాయతీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది
4. 112వ సవరణ బిల్లు మున్సిపాలిటీలు, పంచాయతీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది
1. 1, 2 2. 3, 4
3. 1, 3 4. 3

741. రెండో పాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు ఎవరు?
1. వీరప్ప మొయిలీ
2. రామచంద్రన్
3. 1, 2 4. ఎ.హెచ్. కాల్రో

742. రెండో పాలనా సంస్కరణల సంఘం స్థానిక ప్రభుత్వాలపై చేసిన సూచనలేవి?
1. ప్రతి రాష్ట్రంలో శాసనమండలి ఏర్పాటు చేయాలి
2. ఎంపీలు, ఎమ్మెల్యేలు స్థానిక సభ్యులుగా కొనసాగాలి
3. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి ఏర్పాటు చేయాలి
4. ఏదీ కాదు

సమాధానాలు

701.1	702.1	703.4	704.1
705.3	706.1	707.1	708.4
709.4	710.4	711.2	712.3
713.1	714.3	715.2	716.2
717.2	718.4	719.1	720.3
721.2	722.2	723.2	724.4
725.3	726.1	727.1	728.3
729.4	730.1	731.4	732.2
733.2	734.4	735.1	736.2
737.3	738.1	739.4	740.2
741.1	742.1		

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..